ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రోటోకాల్ శాఖ – ఒక్కొక్క వాహనానికి నెలకు (160) లీటర్లు మరియు పైగా ఇంధన వినియోగం – విజయవాడలోని ప్రోటోకాల్ శాఖ మరియు సిఎంసిఓ వారు 2018, డిసెంబరు నెలకుగాను (1181) లీటర్లకుపైగా ఇంధన అధిక వినియోగానికి (13) వాహనాలకు సడలింపు – ఉత్తరువులు - జారీ చేయడమయింది.

సాధారణ పరిపాలన (ప్రొ.బి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.200 **తేదీ:28-01-2019**

ఈ క్రింది వాటిని చదవండి.

1. 13-09-1990 తేదీగల జిఏ (ఓపి.II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 529.
2. 26-07-2004 తేదీగల మెమో నెం. 316/జిహెచ్.I/2004-2.
3. 11-01-2019 తేదీగల డైరెక్టరు, ప్రోటోకాల్ శాఖ, నవలూరు, మంగళగిరి వారి నుండి వచ్చిన లేఖ నెం. 2951/సి2/డిఓపి/2019-19.

ఉత్తరువు :

పై మొదటి నిర్దేశంలోని జిఓలో జారీ చేసిన ఉత్తరువులను సడలిస్తూ మెస్సర్స్ శ్రీ మహాలక్ష్మీ ఆయిల్ కంపెనీకి బాకీపడి ఉన్న ఇంధన బిల్లులను పరిష్కరించడానికిగాను, 2018, డిసెంబరు నెలకు విజయవాడలోని ప్రోటోకాల్ శాఖ, ప్రధాన కార్యాలయం / సిఎంసిఓ 160 లీటర్లకు పైగా 13 వాహనాలకు గాను 1181 లీటర్ల ఇంధనాన్ని అధికంగా వినియోగించుకున్నందుకు ఆమోదం తెలుపుతూ ఉత్తరువును జారీ చేయాలని పైన పేర్కొన్న 3వ నిర్దేశంలో ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు కోరారు.

2. ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఈ ఉత్తరువుకు జత చేసిన అనుబంధంలో చూపిన విధంగా 2018, డిసెంబరు నెలలో విజయవాడలోని ప్రోటోకాల్ శాఖ మరియు సిఎంసిఓలో 160 లీటర్లకు పైబడి 13 వాహనాలకు 1181 లీటర్ల అదనపు ఇంధనాన్ని వినియోగించడంలో ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు తీసుకొన్న చర్యకు ప్రభుత్వం ఇందుమూలంగా ఆమోదం తెలుపుతున్నది.

3. అధిక ఇంధన బిల్లుల చెల్లింపు కోసం ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు చర్య తీసుకోవాలి.

4. అమలులో ఉన్న నియమాల ప్రకారం ఈ ఉత్తరువుకు ఆర్థిక శాఖ యొక్క సమ్మతి అవసరం లేదు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి ఉత్తరువు క్రింద, వారి పేరిట)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి :

ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు, నవలూరు.

చెల్లింపులు & ఖాతాల అధికారి, ఇబ్రహీంపట్నం, విజయవాడ

ఉప చెల్లింపులు & ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి.

ఎస్ఎఫ్ / ఎస్సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి

జి.ఓ.ఆర్.టి.నెం:200, జి.ఏ (ప్రొ.బి) శాఖ, తేదీ:28-01-2019 కు అనుబంధం.

(2018, డిసెంబరు నెలకు గాను)

ప్రోటోకాల్ & సిఎంసిఓ శాఖ విజయవాడలోని ఇంధన వినియోగాన్ని చూపించే పట్టిక

నెల	వాహనం సంఖ్య	తయారీదారు	వినియోగించిన మొత్తం ఇంధనం	ప్రభుత్వం అనుమతించినట్టి లీటర్ల సంఖ్య	అవసరత, సడలింపు మినహాయింపు
డిసెంబర్ ,2018	ఏపి 07 డికె 0189	ఇసుజు	485	160	325
	ఏపి 09 సిడబ్ల్యు 4417	ఇన్నోవా	291	160	131
	ఏపి 09 బివై 1818	స్కోడా	162	160	02
	ఏపి 09 బిఇ 7227	తవేరా	283	160	123
	ఏపి 09 బిజె 6336	తవేరా	272	160	112
	ఏపి 07 డిడి 0001	ఇసుజు	295	160	135
	ఏపి 09 బివై 8365	ఇన్నోవా	195	160	35
	ఏపి 09 బిఎల్ 0587	అంబాసిడర్	178	160	18
	ఏపి 09 ఏక్యు 6659	సాంత్రో	194	160	34
	ఏపి 12 ఎఫ్ 886	మారుతి ఎస్టీమ్	218	160	58
	ఏపి 12 ఎఫ్ 666	అసెంట్	162	160	02
	ఏపి 09 బిఏ 0003	ఫోర్డ్ ఐకాన్	293	160	133
	ఏపి 09 సియు 1	కరోల్లా	233	160	73
		మొత్తం	3261	2080	1181

మొత్తం మినహాయింపును ఇచ్చిన ఇంధనం లీటర్లలో = 1181 లీటర్లు.

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి